నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

జూబ్లీహిల్స్,నవంబర్22: విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శనివారం వివిధ 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు బంజారాహిల్స్ సీబీడీ ఏడీఈ గోపి ఒక ప్రకటనలో తెలిపారు. రవీందర్ సొసైటీ సబ్‌స్టేషన్ సీఓడీ, కాకతీయ హిల్స్ ఫీడర్‌ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు.. కళ్యాణ్‌నగర్ సబ్‌స్టేషన్ లక్ష్మీనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ సబ్‌స్టేషన్ ఐఓఏ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు.. ఎల్లారెడ్డిగూడ సబ్‌స్టేషన్ మారుతీనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు.. జూబ్లీహిల్స్ సబ్‌స్టేషన్ ఐఓఏ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు..ఎల్‌వీ ప్రసాద్ సబ్‌స్టేషన్ జింఖానా క్లబ్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు.. ఎల్లారెడ్డిగూడ సబ్‌స్టేషన్ శాలివాహననగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు..అయ్యప్ప సొసైటీ సబ్‌స్టేషన్ ఇమేజ్ గార్డెన్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 నుంచి 12 గంటల వరకు.. జూబ్లీహిల్స్ సబ్‌స్టేషన్ జూబ్లీహిల్స్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 12.30 గంటల వరకు.. నిమ్స్ సబ్‌స్టేషన్ సాయిబాబా టెంపుల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 12.30 గంటల వరకు.. ఫిలింనగర్ సబ్‌స్టేషన్ భారతీయ విద్యాభవన్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12.30 నుంచి 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. కమాండ్ కంట్రోల్ సబ్‌స్టేషన్ గోల్డెన్ టెంపుల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1 గంట నుంచి 1.30 వరకు.. రోడ్ నంబర్-12 సబ్‌స్టేషన్ కనకదుర్గ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1 గంట నుంచి 1.30 వరకు.. రోడ్ నంబర్-22 సబ్‌స్టేషన్ ఎంసీఆర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1.30 నుంచి 2 గంటల వరకు.. రవీందర్ సొసైటీ సబ్‌స్టేషన్ మెహర్ బాబా, జింజర్ కోర్టు ఫీడర్‌ల పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

శంషాబాద్ పరిధిలో...

శంషాబాద్ రూరల్: శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని శంషాబాద్ విద్యుత్ శాఖ ఏఈ షేక్‌బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని కోత్వాల్‌గూడ,కవ్వగూడ,పోర్టుగ్రాండ్,ఆర్‌కే గార్డన్, చెన్నమ్మ హోటల్, ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వివరించారు. విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల తొలగింపుతో పాటు తీగలు కిందకు ఉన్నచోట మరమ్మతులు చేస్తామని వివరించారు. ప్రజలు సహకరించాలని కోరారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మణికొండ, నవంబర్ 22: గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 21వ తేదీన కోకాపేట్ గ్రామంలోని లెజెండ్ చైమ్స్ విల్లా నెంబర్ 192 ప్రాంతంలోని డ్రైనేజీ కాలువలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు సమాచారం అందింది. సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా వ్యక్తి వయస్సు సుమారు 50-60 సంవత్సరాలు ఉంటుందన్నారు. భిక్షాటన చేస్తూ జీవిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి వివరాలు తెలుసుకునేందుకు స్థానికంగా అడిగినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. ప్రమాదవశాత్తు పడి చనిపోయాడా, ఆహారం లేక చనిపోయాడా, మరేదైనా కారణాల వల్ల మరణించాడా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే పోలీస్‌స్టేషన్ 94910 39034లో సంప్రదించాలని కోరారు.

రైతులను విస్మరిస్తున్న కేంద్రం

26న బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘాల నేతలు

హిమాయత్‌నగర్,నవంబర్ 22: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 26న ఇందిరా పార్కు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ నిరసన కార్యక్రమాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సంపద సృష్టించే కార్మిక వర్గాన్ని, ప్రజలకు తిండిపెట్టే రైతాంగాన్ని విస్మరిస్తూ దేశంలోని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తూ కార్మిక, రైతాంగం ను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్మికులు పోరాటాలు చేసి సాధించు కున్న 44 కార్మిక చట్టాలను సవరించి 4 లేబర్ కోడ్‌లుగా కేంద్రం మార్చి వేయడం వల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. నిరసన కార్యక్రమాల్లో కార్మిక వర్గం అధిక సంఖ్యల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సంయుక్త కిసాన్ మోర్చా నాయకురాలు పశ్యపద్మ, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతా రామయ్య, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ,రాష్ట్ర కార్యదర్శులు వెంకటేశం, విలాస్,శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ ప్రేమ్‌పావని, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ పాల్గొన్నారు.

అంతర్ కళాశాల క్రీడల ముగింపు

సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జానయ్య

వ్యవసాయ యూనివర్సిటీ, నవంబర్ 20: ఆటలలో రాణించడానికి మన విద్యార్థులకే మంచి అవకాశాలున్నాయని ప్రొ. జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ. అల్దాస్ జానయ్య అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీ పరిధిలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన అంతర్ కళాశాల క్రీడల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రపంచంలో అధిక జనాభా కల్గిన భారత్ , క్రీడలలో చివరి భాగంలో ఉండటం మన పాలకుల నిర్లక్ష్యమేనని అన్నారు. క్రీడలలకు తగిన ప్రాధాన్యత, నిధులు లేకపోవడమే అన్నారు. వ్యవసాయ విద్యలో అధిక శాతం గ్రామీణ విద్యార్థులు న్నారని గుర్తుచేశారు. ప్రభుత్వం నూతనంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుండడం అభినందనీయమన్నారు. రానున్నకాలంలో విశ్వవిద్యాలయం బడ్జెట్‌లో క్రీడలకు ప్రత్యేక నిధులు కేటాయించేలా కృషి చేస్తామన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ క్రీడలలో ఓవరాల్ చాంపియన్‌షిప్‌గా రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు కైవసం చేసుకోవడం అభినందనీయమని కళాశాల అసోసియేట్ డీన్ నరేందర్ రెడ్డి అన్నారు. అథ్లెటిక్ విభాగంలో అశ్వరావుపేటకు చెందిన అనిల్‌కుమార్, రచన కైవసం చేసుకున్నారు. ఫిజికల్ డిపార్టుమెంట్ హెడ్ డా.సురేశ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చురుకుగా తనకు ఆసక్తి గల క్రీడల పోటీలో పాల్గొన్నారని తెలిపారు అగ్రి ఇంజినీరింగ్ డా. జె. సత్యనారాయణ, డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డా. వి. విజయ లక్ష్మి, బోధన , బోధనేతర సిబ్బంది. విశ్వవిద్యాలయం పరిధిలోని రాష్ట్ర వ్యాప్తంగా గల 11 కళాశాలలనుంచి విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంజీఐటీలో జాతీయ స్థాయి సింపోజియం

సింపోజియంను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి

మణికొండ, నవంబర్ 22: మహాత్మా గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ)లో శుక్రవారం ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియం ఘనంగా నిర్వహించారు. ఈ టెక్నికల్ సింపోజియం సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరణలకు గొప్ప వేదికగా నిలిచింది. వివిధ విభాగాలు వారి ప్రత్యేక టెక్నికల్ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఈ సింపోజియంను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన స్టాల్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే రోబోటిక్ వర్క్‌షాప్, క్విజ్, మెటా క్రాస్ వార్డ్, ఎగ్జిబిషన్, నాన్-టెక్నికల్ ఈవెంట్స్, ట్రెజర్ హంట్, ఐపీఎల్ యాక్షన్, థగ్ ఆఫ్ వార్, ఇమేజ్ ప్రాంప్టింగ్, మీమ్, కన్వీర్స్ పెయింటింగ్‌తో పాటు కళాశాల ప్రాంగణంలో ప్రత్యేకంగా ఫుడ్ స్టాళ్లతో పాటు స్టార్టప్ స్టాళ్లు కూడా ఏర్పాటు చేశారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో వివిధ ఈవెంట్లల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పరిశీలన

రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

బంజారాహిల్స్,నవంబర్ 22: వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని బంజారాహిల్స్ రోడ్ నెం 4లో రూ.25లక్షల వ్యయంతో చేపట్టిన వీడీసీసీ రోడ్డు పనులు గురువారం శుక్రవారం ప్రారంభమయ్యాయి. కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి రోడ్డు పనులను పరిశీలించి తగిన సూచనలు చేశారు. సుఖ్‌దేవ్‌నగర్ తదితర ప్రాంతాల్లోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన పనులు పూర్తిచేయాలని సూచించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆమె వెంట జీహెచ్ఎంసీ ఏఈ సతీశ్ తదితరులు ఉన్నారు.

రజకుల సమస్యలు పరిష్కరించాలి

శంషాబాద్ రూరల్, నవంబర్ 22 : రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం శంషాబాద్ పట్టణంలోని ఎలెంట్ హోటల్‌లో రాష్ట్ర రజక వృత్తిదారుల సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని రజక వృత్తిదారులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. 50 సంవత్సరాలు నిండిన వారికి ప్రతి నెల 4 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రజకులపై జరుగుతున్న దాడులను నివారించడం కోసం సాంఘిక భద్రతా చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 250 యూనిట్లు ఇస్తున్న విద్యుత్‌ను 500 యూనిట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ,నర్సిం హ,జోజి,కృష్ణలతో పాటు పలువురు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

స్పా సెంటర్‌పై కేసు

ఖైరతాబాద్, నవంబర్ 22: నిబంధనలు పాటించని ఓ స్పా సెంటర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆకాశ్‌గంగా అపార్ట్‌మెంట్‌లోని 2వ అంతస్తులో పరమేశ్వర్ కొండ్బార్తో ఖ్యాదాల్వార్ అలియాస్ బాలాజీ గత కొంత కాలంగా బీఎస్ఆర్ సెలూన్ అండ్ స్పా నిర్వహిస్తున్నాడు. శుక్రవారం పోలీసుల బృందం స్పా సెంటర్‌ను తనిఖీ చేయగా, సరైన రిజిస్టర్ పెట్టకపోవడంతోపాటు ప్రొఫెషనల్ థెరపిస్టులు కూడా లేరు. దీంతో నిర్వాహకుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థి అదృశ్యం

లూసీ(ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 22: కాలేజీకి వెళ్తున్నానని ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన విద్యార్థిని కనిపించకుండా పోయిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ సాయిబాబానగర్ ప్రాంతానికి చెందిన లూసీ విద్యార్థి. ఈ నెల 20న ఉదయం కాలేజీకి వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లింది. ఇంటికి రాకపోవడంతో ఆమె ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీశారు. కుటుంబ సభ్యులు మైలార్‌దేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆలీనగర్‌లోయువతి..

లక్ష్మీదుర్గాభవాని

మైలార్‌దేవ్‌పల్లి: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువతి కనిపించకుండా పోయిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఆలీనగర్‌కు చెందిన లక్ష్మీదుర్గాభవాని కంపెనీలో కార్మికురాలిగా పని చేస్తుంది. 21న ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, స్నేహితుల వద్ద వాకబు చేసిన ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్‌నగర్,నవంబర్22: రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణ రంగంలో పనిచేసే లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తగిన చర్య లు తీసుకోవాలని తెలంగాణ బిల్డింగ్,కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రత్నాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం హిమాయత్‌నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర ఆఫీస్‌లో యూనియన్ సమావేశం జరిగింది.

CAUTION NOTICE

The public in general is hereby cautioned that, my client **Mr. MOHAMMED BASHEER UDDIN,** S/o. Mohammed Ruknuddin, R/o. H.No. 17-2-1039, Rein Bazar, Hyderabad, T.G. is the owner and possessor of Agricultural Land in Survey No. 207/A/2, totally admeasuring Acre 01-10 guntas, situated at Tondpally Village, Shamshabad Mandal, Ranga Reddy Dist., T.G., hereinafter for brevity referred to as 'the property' That 1) Mr. Rapolu Raj Kumar, S/o. Rapolu Chandraiah, R/o. H.No. 11-27/A/1, RK Nilayam, Opp. BSNL Office, Brindavan Township, Shamshabad, R.R. Dist., T.G., 2) Mr. Konamolla Srinivas, S/o. Konampalla Narsimha, R/o. H.No. 20-160/5/2, R.B. Nagar Colony, Shamshabad, R.R. Dist., T.G., 3) R.Sandeep, S/o. R.Gopal Goud, R/o. Rly. Qrts. No. 20/1, Bhagath Singh Road, Sacred Heart Church, South Lalaguda, Hyderabad, T.G. approached my client to purchase the aforementioned property, pursuant thereto an Agreement of Sale Dated 27-09-2023 in respect of Agricultural Land in Survey No. 207/A/2, totally admeasuring Acre 00-25 guntas, situated at Tondpally Village, Shamshabad Mandal, Ranga Reddy Dist., T.G. was executed, however because of non-performance of their part of contract, my client got issued legal notice Dated 15-10-2024 to them for specific performance of agreement of sale within (7) days, however they miserably failed to perform their part of contract, as such the said agreement of Sale Dated 27-09-2023 has been cancelled by my client and the said persons has no right, title, interest whatsoever over the said property. Thus, anybody associating, aligning anyway or dealing, transacting in any manner whatsoever with regard to the aforementioned property with Mr. Rapolu Raj kumar, Mr. Konamolla Srinivas and R.Sandeep any person acting on their behalf would also be rendering themselves liable for action under civil and criminal law on their own peril, costs and consequences arising thereof BE IT KNOWN.

Sd/- S.MOUNIS ABIDI, Advocate & Associates
Office: 1st Floor, 236 'A' Class, # 16-8-621, New Malakpet, Hyderabad-500 024, **Ph: 9985172500.**

నీటి సరఫరాను మెరుగుపర్చాలి



జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాగరాజు

బండ్లగూడ,నవంబర్ 22: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీటి సరఫరాను మెరుగుపరిచి ప్రజలకు తాగునీటిని అందించాలని జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌ను కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వారానికి ఒకసారి నీటి సరఫరా చేయడం ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నీటి సరఫరా లేక పోవడంతో పాటు సమయ పాలన కూడా పాటించకుండా అర్ధరాత్రి నీటిని సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడుగా నీటి బిల్లులను పెంచి అధిక బిల్లులు వేస్తూ ప్రజల నడ్డి విడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జలమండలి అధికారులు తగిన చర్యలు తీసుకుని నీటి సరఫరాను మేరుగుపర్చడంతో పాటు బిల్లులను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

సహాయక సమాఖ్యలకు జాతీయ పురస్కారాలు ప్రదానం

సమాఖ్యల ప్రతినిధులతో ఏపీమాస్ సీఈఓ ఎండీ సీఎస్ రెడ్డి

జూబ్లీహిల్స్,నవంబర్ 22: యూసుఫ్‌గూడలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రోస్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (నిమ్స్‌మే) క్యాంపస్‌లో ఏపీమాస్ స్వచ్ఛంద సంస్థ రెండురోజులపాటు నిర్వహించిన స్వయం సహాయక సమాఖ్య (ఎస్ హెచ్‌జీ)ల జాతీయ సమ్మేళనం శుక్రవారంతో ముగిసింది. తెలంగాణ నుంచి హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలానికి చెందిన 'ఎల్కతుర్తి మండల పరస్పర సహాయ పొదుపు, రుణ సహకార గ్రామ సంఘాల సమాఖ్య' ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి ఉత్తమ పురస్కారాన్ని దక్కించుకుంది. ఏపీలోని చిత్తూరు జిల్లా తవనంపల్లి మండలానికి చెందిన 'తవనంపల్లి మండల మహిళా సమాఖ్య' ద్వితీయ స్థానంలో.. మహారాష్ట్రకు చెందిన 'హిర్కాని మహిళా ప్రభాగ్ సంఘ్' తృతీయ స్థానంలో నిలిచాయి. ఏపీ, తెలంగాణతో పాటు రాజస్తాన్, బీహార్, త్రిపుర, మిజోరం రాష్ట్రాల సమాఖ్యలు జోన్ స్థాయిలో అవార్డులు గెల్చుకున్నాయి. పారిశ్రామిక, వ్యాపార సంస్థల ఏర్పాటు విభాగంలో కేరళ, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు వరుసగా జాతీయ పురస్కారాలు దక్కించుకున్నాయి. విజేతలకు ఏపీమాస్ సీఈఓ, ఎండీ సీఎస్ రెడ్డి సంస్థ ప్రతినిధులతో కలిసి జాతీయ పురస్కారాలు ప్రదానం చేశారు. జర్మనీకి చెందిన సహకార సంస్థ ప్రతినిధి కోర్బేనియస్, ఎస్‌బీఐ సీజీఎం రాజేశ్ కుమార్, ఇస్ఫా సంస్థ ఎండీ పాల థామస్, అభివృద్ధి రంగ నిపుణురాలు సుధా కొఠారి, ఏపీమాస్ బోర్డ్ వైస్ చైర్‌పర్సన్ మహాపర అలి, బోర్డు సభ్యులు డబ్ల్యూ ఆర్ రెడ్డి, మోహనయ్య పాల్గొన్నారు.

గంజాయి విక్రయ కేంద్రంపై దాడి

వెంగళరావునగర్, నవంబర్ 22: గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరితో సహా 8 మందిని ఎస్ఆర్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డితో కలిసి ఏసీపీ వెంకటరమణ వివరాలు వెల్లడించారు. బల్కంపేటలోని ఓ భవనం 3వ అంతస్తులోని గదిలో గంజాయి నిల్వ చేసి విక్రయిస్తున్నారు. పశ్చిమ మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఎస్ఆర్‌నగర్ పోలీసులతో కలిసి శుక్రవారం ఆకస్మికంగా దాడి చేశారు. 8 నెలల కిందట గదిని అద్దెకు తీసుకున్న ప్రకాశం జిల్లా కంభంకు చెందిన ఆరపాటి హరికృష్ణ, బల్కంపేటకు చెందిన జాబా వెంకట సవీన్‌కుమార్ గంజాయి విక్రయించడం మొదలుపెట్టారు. హరికృష్ణ మిత్రుడైన ఏపీలోని తునికి చెందిన అశోక్ వద్ద వీరు గంజాయి కొనుగోలు చేసి నగరానికి తెచ్చి 15 గ్రాముల చొప్పున చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి రూ.800 నుంచి రూ.1000 విక్రయిస్తున్నారు. పోలీసులు ఆ ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 3 కేజీల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరి వద్ద గంజాయి కొనుగోలు చేసిన చుక్క ఆనంద్‌బాబు, శ్యామ్‌సుందర్‌రెడ్డి, కొత్తమాసు రాజ్‌కుమార్, పవన్ కుమార్, షేక్ ఫర్హత్, అరవింద్ కృష్ణ లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయి సరఫరా చేసిన అశోక్ కోసం గాలిస్తున్నామని ఏసీపీ తెలిపారు.

వైద్య విద్యలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు స్వాగతం పలికేందుకు నిర్వహించే 'వైట్ కోట్ సెర్మనీ' కార్యక్రమాన్ని జూబ్లీహిల్స్‌లోని అపోలో మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ గైనకాలజీ ప్రొఫెసర్ డా.రుమా సిన్హా, మెడికల్ కాలేజీ సీఈవో అపర్ణారెడ్డి, డీన్ డా.కే.మనోహర్ పాల్గొన్నారు.

-బంజారాహిల్స్, నవంబర్ 22:

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు ఎస్.విద్యాసాగర్ తండ్రి స్వర్గీయ బీరయ్య, మరియు వి.శ్రీనివాస్ రావు తండ్రి స్వర్గీయ వెంకటేశ్వర రావు, ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం.101, విష్ణు స్వప్న అపార్ట్‌మెంట్స్, రాయిదుర్గం నవ కాల్స్, హైదరాబాద్ వారి సూచనల మేరకు, సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా నా క్లయింట్లు రాయిదుర్గ్, నవ్‌కాల్స్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్